క్లుప్తంగా

కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా శ్రీనివాస్ గౌడ్



మహబూబాబాద్ రూరల్: కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా కంబాలపల్లి గ్రామానికి చెందిన బెల్లంకొండ శ్రీనివాస్ గౌడ్‌ను నియమించారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి శుక్రవారం శ్రీనివాస్ గౌడ్‌కు నియామకపత్రం అందజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి చుక్కల ఉదయ్ చందర్, దేవరం ప్రకాష్ రెడ్డి, బండి శ్రీనివాస్, పోతరాజు రాజు పాల్గొన్నారు.

జిల్లా ఉపాధ్యక్షుడిగా శ్రీనివాస్‌యాదవ్



డోర్నకల్: కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడిగా ముల్కలపల్లికి చెందిన బత్తుల శ్రీనివాస్‌యాదవ్ నియమితులయ్యాడు.

ప్రధాన కార్యదర్శిగా రవినాయక్



మరిపెడ రూరల్: కాంగ్రెస్ జిల్లా కార్యదర్శిగా మండలంలోని రాంపురం గ్రామానికి చెందిన పెండ్లి శ్రీనివాసరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా వెంకట్యతండాకు చెందిన గుగులోతు రవినాయక్, సహాయ కార్యదర్శిగా బుర్హాన్‌పురం గ్రామానికి చెందిన పెద్దబోయిన ఐలమల్లు నియామకం అయినట్లు పార్టీ జిల్లా అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్‌చందర్ రెడ్డి తెలిపారు.

ప్రధాన కార్యదర్శిగా సతీష్

దంతాలపల్లి: కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా మండలంలోని దాట్ల గామానికి చెందిన ఎంపీటీసీ కొమ్మినేని సతీష్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు పార్టీ వర్గాలు తెలిపారు. సంయుక్త కార్యదర్శిగా కాంటెస్ట్ జెడ్పీటీసీ సాదు లింగారెడ్డి, కార్యదర్శిగా మద్దుల రాంరెడ్డి ఎన్నికయ్యారు.

ఎమ్మెల్యేతోనే అభివృద్ధి

మరిపెడ రూరల్: ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్‌తోనే అభివృద్ధి సాధ్యమని అబ్బాయిపాలెం సర్పంచ్ జినక మణిఇద్దయ్య అన్నారు. శుక్రవారం గ్రామంలో సుమారు రూ.52 లక్షల సీడీఎఫ్, ఎస్‌డీఎఫ్, ఈజీఎస్ నిధులతో చేపట్టిన అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణ పనులను సర్పంచ్ ప్రారంభించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు వెర్మారెడ్డి వెంకట్‌రెడ్డి, అప్పారెడ్డి పాల్గొన్నారు.

రెజ్లింగ్‌లో విద్యార్థుల ప్రతిభ



కేసముద్రం: హనుమకొండ, తొర్రూరులో ఇటీవల జరిగిన ఎస్‌జీఎఫ్ అండర్-17, అండర్-14 తెలంగాణ రాష్ట్ర స్థాయి రెజ్లింగ్ పోటీల్లో మండలంలోని కల్వల జెడ్పీఎస్ఎస్‌కి చెందిన విద్యార్థులు చరణ్, సింధూ, బన్నీ, శైలజ, హరిని, పృథ్వీ పతకాలు సాధించినట్లు హెచ్‌ఎం నరేందర్ తెలిపారు. సర్పంచ్ సంజీవ రెడ్డి, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

వరల్డ్ హార్ట్ డే

డోర్నకల్: గుండె భద్రత, గుండె జబ్బులపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు డాక్టర్ సాధ్విజ కోరారు. వరల్డ్ హార్ట్ డేను పురస్కరించుకు శుక్రవారం పీహెచ్‌సీ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. డాక్టర్ శివ, పీహెచ్‌సీ, ఎన్‌సీడీ సిబ్బంది పాల్గొన్నారు.

అవగాహన ఉండాలి

మహబూబాబాద్: జిల్లా కేంద్రంలోని పెన్షనర్స్ భవనంలో శుక్రవారం జనవిజ్ఞాన వేదిక జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఎంఎస్ స్వామినాథన్ మృతికి సంతాపం తెలిపారు. డాక్టరేట్, పదోన్నతులు పొందిన వారిని సన్మానించారు. కార్యక్రమంలో వైద్యుడు నెహ్రూ రాథోడ్ జిల్లా ప్రధాన కార్యదర్శి లింగంపల్లి దయానంద్, శ్రీనివాస్, మంగపతి రావు, ఉమాదేవి, నరేందర్‌రెడ్డి, సునీత పాల్గొన్నారు.

టెట్‌ను రద్దు చేయాలి

తొర్రూరు: ప్రభుత్వం పరీక్షల సన్నద్ధతకు సరిపోయే సమయం ఇవ్వలేదని, వెంటనే టెట్ పరీక్షను రద్దు చేయాలని అంబేడ్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు ధర్మారపు పవన్‌కుమార్ డిమాండ్ చేశారు. డివిజన్ కేంద్రంలోని విశ్రాంతి భవనంలో టెట్ అభ్యర్థులు శుక్రవారం నిరసన తెలిపారు. కార్యక్రమంలో ప్రతినిధులు గణేష్, వెంకన్న, అశోక్, రాజశేఖర్, కిరణ్, మంజుల పాల్గొన్నారు.

16నుంచి 'ఓపెన్' సప్లిమెంటరీ పరీక్షలు

మహబూబాబాద్ అర్బన్: ఓపెన్ టెన్త్, ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ పరీక్షలు అక్టోబర్ 16నుంచి 26వ తేదీ వరకు నిర్వహిస్తామని డీఈఓ రామారావు శుక్రవారం తెలిపారు. ఉదయం 9నుంచి 12గంటల వరకు పదో తరగతి పరీక్షలు, మధ్యాహ్నం 2నుంచి సాయంత్రం 5గంటల వరకు ఇంటర్ పరీక్షలు జరుగుతాయన్నారు. పట్టణంలోని ప్రభుత్వ బాలికల పాఠశాలలో ఇంటర్మీడియట్, ప్రభుత్వ బాలుర పాఠశాలలో టెన్త్ పరీక్షలు జరుగుతాయన్నారు. అలాగే అనంతారం మోడల్ స్కూల్‌లో అక్టోబర్ 30న ప్రాక్టికల్స్ జరుగుతాయని చెప్పారు. వివరాలకు 98497 61012 నంబర్‌లో సంప్రదించాలన్నారు.

హ్యాట్రిక్ విజయం ఖాయం

● ఎంపీ వద్దిరాజు రవిచంద్ర

గార్ల: రాష్ట్రంలో సీఎం కేసీఆర్ హ్యాట్రిక్ ముఖ్యమంత్రి కావడం ఖాయమని రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర అన్నారు. శుక్రవారం గార్లలోని ఏవీఆర్ ఫంక్షన్ హాలులో జరిగిన బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. తొలుత గార్లలో ఆయనకు ఘనస్వాగతం పలికారు. అనంతరం గార్లలో నిర్వహించిన బైక్ ర్యాలీలో ఎంపీ రవిచంద్ర ఎమ్మెల్యే బానోత్ హరిప్రియను బైక్‌పై ఎక్కించుకొని బైక్ ర్యాలీలో పాల్గొన్నారు. రాష్ట్రంలో గత సీమాంధ్ర పాలకులు చేయని విధంగా మన ముఖ్యమంత్రి కేసీఆర్ కోట్లు వెచ్చించి కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మించి కోటి ఎకరాలకు సాగునీరు అందిస్తూ, రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేశారన్నారు. గతంలో ఏ ఎమ్మెల్యే చేయని విధంగా ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసిందన్నారు. రానున్న ఎన్నికల్లో హరిప్రియను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు.



శంకుస్థాపన చేస్తున్న ఎంపీ రవిచంద్ర, ఎమ్మెల్యే హరిప్రియ

శంకుస్థాపనలు

మండలంలో రూ.5 కోట్ల డీఎంఎఫ్‌టీ నిధులతో సీసీ రోడ్లు పనులకు ఎమ్మెల్యేతో కలిసి ఎంపీ శంకుస్థాపన చేశారు. గార్ల సీహెచ్‌సీ ఆస్పత్రికి ఎమ్మెల్యే కోటా నిధులు రూ.20లక్షలు ఇవ్వగా, ఇట్టి నిధులతో ఆస్పత్రికి ఎక్స్‌రే యూనిట్, ఆపరేషన్ థియేటర్‌కు కావల్సిన పరికరాలను తీసుకురాగా వాటిని ప్రారంభించారు. అనంతరం గార్ల రైల్వేస్టేషన్‌ను ఎంపీ సందర్శించారు. స్టేషన్‌లో ప్రయాణికుల సౌకర్యార్థం పలు ఎక్స్‌ప్రెస్ రైళ్ల నిలుపుదలకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం వీరి సమక్షంలో మద్దివంచ, పినిరెడ్డిగూడెం, రాంపురం గ్రామాలకు చెందిన మాజీ ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీలకు చెందిన నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో ఎంపీపీ శివాజీచౌహాన్, సర్పంచ్ అజ్మీర బన్సీలాల్, ఎంపీటీసీ శీలంశెట్టి రమేష్, కోఆప్షన్ ఎండి ఖదీర్, పార్టీ మండల అధ్యక్ష, కార్యదర్శులు లక్ష్మణ్‌నాయక్, ఉమేష్, సర్పంచ్‌లు సక్రు, జ్యోతి, రాధాకృష్ణ, భాస్కర్‌రావు పాల్గొన్నారు.



ఎమ్మెల్యేను బైక్‌పై ఎక్కించుకొని ర్యాలీగా వెళ్తున్న ఎంపీ

సీసీ కెమెరాలతో ప్రజలకు రక్షణ

తొర్రూరు రూరల్: గ్రామీణ ప్రాంతాల్లో సైతం దొంగతనాలు, నేరాలు, ఇతర అసాంఘిక కార్యకాలాపాలను నివారించేందుకే సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తున్నట్లు డీఎస్పీ వెంకటేశ్వరబాబు అన్నారు. శుక్రవారం మండలంలోని మాటేడు గ్రామంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ.. గ్రామాల్లో సైతం సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం ద్వారా ప్రజలకు రక్షణ ఉంటుందన్నారు. సీసీ కెమెరాల ఏర్పాటుకు ముందుకు రావాలన్నారు. కార్యక్రమంలో సీఐ సత్యనారాయణ, ఎస్సై జగదీష్, సర్పంచ్ శోభ, ఎంపీటీసీ కవిత, ఉప సర్పంచ్ పినాకపాణి, పీఏసీఎస్ డైరెక్టర్ జనార్దన్‌రాజు పాల్గొన్నారు.



సీసీ కెమెరాలను ప్రారంభిస్తున్న డీఎస్పీ

మెప్మా ఉద్యోగుల వేతన పెంపుపై హర్షం



మరిపెడ: పాలాభిషేకం చేస్తున్న ఉద్యోగులు

మరిపెడ: మెప్మా ఉద్యోగుల వేతనాలు రూ.4వేల నుంచి రూ.6వేల వరకు పెంచడాన్ని హర్షిస్తూ సీఎం కేసీఆర్ చిత్రటానికి ఉద్యోగులు పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో గంధసిరి ఉమ, రజిత, ఉమా, స్వరూప, లక్ష్మీ, రాజేశ్వరి, మమత, సరిత, పార్వతి పాల్గొన్నారు.

తొర్రూరు: ఆర్పీలకు గౌరవ వేతన పెంపు హర్షనీయమని సంఘ అధ్యక్షురాలు నేలకొండ గిరిజ తెలిపారు. మున్సిపాలిటీ కార్యాలయంలో ఆర్పీలు సీఎం కేసీఆర్, మంత్రి దయాకర్‌రావుల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు శ్రీనివాసరావు, శంకర్, నాయకులు నాగరాజు, మణిరాజ్, ఆర్పీల కార్యదర్శి శ్రావణి, కోశాధికారి అనిత, ఉష, రజిత పాల్గొన్నారు.

డోర్నకల్: మెప్మా రిసోర్స్ పర్సన్ల వేతనాల పెంపుపై హర్షిస్తూ శుక్రవారం సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ ఫ్లెక్సీకి పాలాభిషేకం చేశారు. మున్సిపల్ చైర్మన్ వాంకుడోత్ వీరన్న, వైస్ చైర్మన్ కేశబోయిన కోటిలింగంతో కలిసి ఆర్పీలు పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో ఆర్పీలు ఉపేంద్ర, నాజియా, విమల, సరిత, రాజ్యలక్ష్మి, శ్రీను, భవాని పాల్గొన్నారు.

సమరయోధుల త్యాగాలు మరువలేనివి

తొర్రూరు రూరల్: స్వాతంత్ర్యం కోసం పోరాడిన అమరవీరుల త్యాగాలను మరువలేమని తపాలా శాఖ సబ్ డివిజన్ అధికారి లావూరి సైదా అన్నారు. శుక్రవారం మండలంలోని అమ్మాపురం గ్రామంలో కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు అమరవీరుల త్యాగాలకు గుర్తుగా తపాలశాఖ తొర్రూరు వారి ఆధ్వర్యంలో మేరీ మాటి-మేరా దేశ్ కార్యక్రమంలో భాగంగా అవగాహన ర్యాలీ నిర్వహించారు.

డోర్నకల్: మండలంలోని పెరుమాళ్ల సంకీస గ్రామ జెడ్పీహెచ్‌ఎస్‌లో శుక్రవారం మేరీ మాటి, మేరా దేశ్ ప్రతిజ్ఞ నిర్వహించారు. అకార్యక్రమంలో ఇన్‌చార్జ్ హెచ్‌ఎం కరుణశ్రీ, ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, వెంకట్రామనర్సయ్య, నాగమణి, శంకరయ్య, లక్ష్మి, రాజేశ్, అబ్దుల్ అజీజ్ పాల్గొన్నారు.



తొర్రూరు రూరల్: అమ్మాపురంలో ర్యాలీ నిర్వహిస్తున్న తపాలా శాఖ సిబ్బంది

పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి

మహబూబాబాద్: మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని సీఐటీయూ జిల్లా నాయకుడు సమ్మెట రాజమౌళి డిమాండ్ చేశారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట చేపట్టిన సమ్మె శుక్రవారం రెండో రోజుకు చేరింది. నాగన్న, శ్రీనివాస్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

వంటను అడ్డుకున్న కార్మికులు

డోర్నకల్: స్థానిక జెడ్పీహెచ్‌ఎస్‌లో శుక్రవారం విద్యార్థుల కోసం వంట చేస్తుండగా సమ్మెలో ఉన్న మధ్యాహ్న భోజన కార్మికులు అడ్డుకున్నారు. తమ డిమాండ్ల సాధన కోసం సమ్మె చేస్తుండగా ప్రైవేట్ వ్యక్తులచే వంట ఎలా చేయిస్తారంటూ కార్మికులు వంటను అడ్డుకున్నారు.

కురవి: మధ్యాహ్న భోజన కార్మికుల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ మండల కన్వీనర్ పోతుగంటి మల్లయ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో మధ్యాహ్న భోజన ఏజెన్సీ కార్మికులు చేపట్టిన సమ్మెను ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో సువర్ణ, రాధిక, లక్ష్మీ, గోపమ్మ పాల్గొన్నారు.

క్రైం కార్నర్..

గొడ్డలితో వృద్ధుడిపై దాడి

మరిపెడ రూరల్: గొడ్డలితో ఓ వ్యక్తి మరో వృద్ధుడిపై దాడి చేసి తీవ్రంగా గాయపర్చిన సంఘటన మండలంలోని బాల్యతండా గ్రామ పంచాయతీ పరిధిలోని తాడిచెట్టుతండాలో శుక్రవారం చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం.. తాడిచెట్టుతండాకు చెందిన వృద్ధుడు భూక్య సోమ్లనాయక్ అదే తండాకు చెందిన మరోవ్యక్తి జర్పుల బోజ్యానాయక్‌ల మధ్య పొలాలకు వెళ్లే డొంకదారి విషయంలో పలుమార్లు గొడవలు జరిగాయి. ఇదే క్రమంలో వృద్ధుడు సోమ్లనాయక్ దారికి అడ్డుగా కంచెను వేశాడని తీవ్ర ఆగ్రహానికి గురైన భోజ్యానాయక్ శుక్రవారం గొడ్డలితో దాడి చేశాడు. ఈ దాడిలో వృద్ధుడు తీవ్రంగా గాయపడ్డాడు. కుటుంబ సభ్యులు ఖమ్మం ఆస్పత్రికి తరలించారు. పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు వృద్ధుడి తరపు కుటుంబ సభ్యులు తెలిపారు.

దాడి కేసులో జైలు

దంతాలపల్లి: దాడి ఘటనలో ఓ వ్యక్తికి శుక్రవారం శిక్ష ఖరారైంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని దాట్ల గ్రామంలో 2014లో గొలగట్టు రత్తమ్మ బర్త వెంకన్నపై గొలగట్టు సత్తయ్య, వెంకటమ్మ, మౌనిక అను ముగ్గురు దాడి చేసి గాయపర్చారని అప్పటి నర్సింహులపేట మండల పోలీస్‌స్టేషన్‌లో బాధితులు ఫిర్యాదు చేశారు. కేసు విచారణలో భాగంగా శుక్రవారం సత్తయ్య, వెంకటమ్మ, మౌనికను నిందితులుగా గుర్తించి తొర్రూరు జ్యుడిషియల్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ సరిత సంవత్సరం జైలు, రూ.1000 జరిమానా విధించారు. నిందితులకు శిక్ష పడే విధంగా కృషి చేసిన ఎస్సై రమేష్ బాబు, కోర్టు కానిస్టేబుల్ రాజారామ్‌ను అధికారులు అభినందించారు.

మృతదేహం గుర్తింపు

దంతాలపల్లి: మండలంలోని వేములపల్లి వద్ద చెక్‌డ్యాంలో గురువారం సాయంత్రం గుర్తు తెలియని మృతదేహం లభ్యం కాగా, శుక్రవారం పోలీసులు మృతదేహం మండలంలోని కుమ్మరికుంట్ల గ్రామానికి చెందిన బోల్లం ఏసుగా(38) గుర్తించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రమేష్‌బాబు తెలిపాడు.

యువకుడికి విద్యుత్ షాక్

గార్ల: జర్పుల వల్లీనాయక్ గణేష్ నిమజ్జనం చేసేందుకు డీజే వాహనంలో వెళ్తుండగా డీజేకు సంబంధించిన విద్యుత్ వైరు తాకడంతో విద్యుత్ షాక్‌కు గురయ్యాడు. సీహెచ్‌సీ ఆస్పత్రికి తరలించి వైద్యం చేయించారు.

పోగొట్టుకున్న సెల్‌ఫోన్ల అప్పగింత

గూడూరు: సెల్‌ఫోన్ కొనుగోలు చేసిన ప్రతీ ఒక్కరు వెంటనే ఫోన్ ఐఎంఈఐను భద్రపరుచుకోవాలని సీఐ ఫణీధర్, ఎస్సై రాణాప్రతాప్ అన్నారు. మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో శుక్రవారం బ్రాహ్మణపల్లి శివారు ఇప్పల్‌తండాకు చెందిన జాటోతు సర్దార్, గంగారం మండలానికి చెందిన ఈక కృష్ణ పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌లను వారికి అందించారు.

బీఆర్‌ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం

● ఎమ్మెల్యే బానోతు శంకర్‌నాయక్

కేసముద్రం: బీఆర్‌ఎస్ ప్రభుత్వంతోనే అన్నివర్గాల అభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే బానోతు శంకర్ నాయక్ అన్నారు. శుక్రవారం మండలంలోని ఇంటికన్నె గ్రామం నుంచి నక్కలగుట్ట వరకు రూ.2.11కోట్ల నిధులతో నిర్మిస్తున్న బీటీ రోడ్డు పనులకు, వెంకటగిరి శివారు చంద్రుతండాలో రూ.80లక్షలతో, కేసముద్రంస్టేషన్ శివారు బ్రహ్మంగారితండా నుంచి కొచ్చెరువుతండా వరకు రూ.1.87 కోట్లతో బీటీ రోడ్డు పనులకు, ఉప్పరపల్లి గ్రామం నుంచి బ్రహ్మంగారితండా వరకు రూ.1.50కోట్ల నిధులతో వేయనున్న బీటీ రోడ్డు పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. పలువురు లబ్ధిదారులకు గృహలక్ష్మి పట్టాలను అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ వోలం చంద్రమోహన్, జెడ్పీటీసీ రావుల శ్రీనాథ్‌రెడ్డి, నీలం దుర్గేష్, సర్పంచుల ఫోరం జిల్లా అధ్యక్షుడు మాదారపు సత్యనారాయణరావు, సర్పంచులు సరితరమేష్, సారయ్య, మండల ప్రధాన కార్యదర్శి కముటం శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు గుగులోతు వీరునాయక్ పాల్గొన్నారు.



ఇంటికన్నెలో శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే శంకర్‌నాయక్

మార్కెట్ ఉద్యోగులుగా గుర్తించాలి



డీఎంఓకు వినతిపత్రం ఇస్తున్న సంఘం నాయకులు

మహబూబాబాద్ రూరల్: దడవాయిలను మార్కెట్ ఉద్యోగులుగా గుర్తించి ఉద్యోగ భద్రత కల్పించాలని సంఘం రాష్ట్ర కోశాధికారి సరసాని సురేందర్ రెడ్డి అన్నారు. సంఘం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జిల్లా మార్కెటింగ్ అధికారి వెంకటరెడ్డికి శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా సురేందర్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఉన్న సుమారు 1300 పైచిలుకు దడవాయిలు మార్కెట్ యార్డులను నమ్ముకొని జీవనం సాగిస్తున్నారన్నారు. వారి బతుకులు అగమ్యగోచరంగా ఉన్నాయన్నారు. వారిని స్కిల్ వర్కర్లుగా గుర్తించి రూ.35వేలు జీతం తగ్గకుండా ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో ఉప్పలయ్య, దస్రు, శంకర్, రమేష్, అశోక్, శ్రీను, మంగీలాల్, కృష్ణ, సాంబయ్య, తదితరులు పాల్గొన్నారు

సాంకేతిక పరిజ్ఞానం అందిపుచ్చుకోవాలి

పెద్దవంగర: మారుతున్న కాలంతోపాటు రైతులు సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవాలని బొమ్మకల్లు ఎంపీటీసీ బానోతు రవీందర్ నాయక్ అన్నారు. శుక్రవారం మండలంలోని రెడ్డికుంట తండాలో డ్రోన్ సాయంతో క్రిమిసంహారక మందులు, ఎరువులు స్ప్రే చేసే విధానంపై తండాకు చెందిన రైతు బానోతు సురేందర్ నాయక్ వ్యవసాయ క్షేత్రంలో ప్రయోగాత్మకంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు కేతిరెడ్డి సోమనర్సింహరెడ్డి, జాటోతు నెహ్రూ నాయక్, పసులేటి వెంట్రామయ్య, ఏఈఓ మానస, రైతులు, తదితరులు పాల్గొన్నారు.



డ్రోన్‌పై అవగాహన కల్పిస్తున్న అధికారులు

స్వామినాథన్‌కు నివాళి

నెహ్రూసెంటర్: వ్యవసాయరంగ అత్యుత్తమ నిపుణులు, వ్యవసాయ ఉత్పత్తుల అభివృద్ధి కోసం నిరంతరం శ్రమించిన హరిత విప్లవ పితామహుడు ఎంఎస్ స్వామినాథన్ అని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ, ప్రజాపంథా సబ్ డివిజన్ కార్యదర్శులు గుజ్జు దేవేందర్, పైండ్ల యాకయ్య అన్నారు. శుక్రవారం స్వామినాథన్ చిత్రపటానికి జిల్లా కేంద్రంలోని అంబేడ్కర్ సెంటర్‌లో పూలమాల వేసి శుక్రవారం నివాళులర్పించారు. కార్యక్రమంలో పీవైఎల్ జిల్లా కార్యదర్శి బట్టు చైతన్య, ఏఐకేఎస్ జిల్లా నాయకులు ఎస్కే రాజ్‌పాష, బాలమల్లు, తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన వైద్య సేవలు అందించాలి

మహబూబాబాద్ రూరల్: ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఎంపీపీ భూక్య మౌనిక అన్నారు. మండలంలోని కంబాలపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అభివృద్ధి కమిటీ సమావేశం మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు భూక్య మౌనిక అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. సమావేశంలో సర్పంచ్ సంద వీరన్న, ఎంపీడీఓ కే.వెంకటేశ్వర్లు, కన్వీనర్ వైద్యాధికారి డాక్టర్ సుధీర్ నాయక్, కమిటీ మెంబర్స్ సీహెచ్ఓ మేరీ, ఆరోగ్య విస్తరణ అధికారి ఒబిలిశెట్టి రామకృష్ణ, హెల్త్ సూపర్‌వైజర్ చక్రి పాల్గొన్నారు.

9న మెగా జాబ్ మేళా

గూడూరు: అక్టోబర్ 9వ తేదీన జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించే మెగా జాబ్ మేళాను నిరుద్యోగ యువతీయువకులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కూతురు తేజస్వి, కుమారుడు సూర్యచంద్ర కోరారు. శుక్రవారం ఆమె మట్లాడుతూ.. ఎమ్మెల్యే శంకర్‌నాయక్ ఆధ్వర్యంలో సూర్యచంద్ర ట్రస్టు వారు 70 కంపెనీలతో మెగా జాబ్ మేళా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. క్యార్రమంలో మండల అధ్యక్షుడు వేం వెంకటక్రిష్టారెడ్డి, జెడ్పీ కో ఆప్షన్ ఎండి. ఖాసీం, ఎంపీటీసీ బోడ కిషన్‌నాయక్ పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

టై, బెల్టుల పంపిణీ

కురవి: స్ఫూర్తి ఎడ్యుకేషన్ సొసైటీ, తెలుగు సమితి ఆఫ్ నెబ్రస్కా అధ్యక్షుడు కంటెం నవీన్ సహకారంతో సీరోలు మండలం చింతపల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు టై, బెల్టులను శుక్రవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం బానోత్ శంకర్‌నాయక్, సొసైటీ బాధ్యుడు రామసహాయం శ్రీధర్‌రెడ్డి పాల్గొన్నారు.

అసంతృప్తులను కలిసిన ఎమ్మెల్యే

కురవి: మొగిలిచర్ల గ్రామంలో మాజీ ఓడీసీఎంఎస్ చైర్మన్ నూకల వేణుగోపాల్‌రెడ్డితోపాటు కార్యకర్తలను, అయ్యగారిపల్లి గ్రామంలో మాజీ శ్రీ వీరభద్రస్వామి ఆలయ చైర్మన్ బండి లక్ష్మారెడ్డిలను ఎమ్మెల్యే రెడ్యానాయక్ కలిశారు. వచ్చే ఎన్నికల్లో మద్దతు ఇవ్వాలన్నారు.

ఎమ్మెల్యేకు వినతి

చిన్నగూడూరు: పంచాయతీరాజ్ శాఖలో టెక్నికల్ వ్యవస్థలో పనిచేస్తున్న ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలని తెలంగాణ ఈ-పంచాయతీ టెక్నికల్ టీం అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే రెడ్యాకు శుక్రవారం వినతిపత్రం అందించారు.

ఆర్థికసాయం

దంతాలపల్లి: మండలం గున్నెపల్లి గ్రామానికి చెందిన టీకుల బక్కయ్య(70) మంత్రి హరీశ్‌రావు నిర్వహించిన సభకు వెళ్లి వస్తుండగా లారీ ఢీకొన్న సంఘటనలో మృతిచెందిన సంఘటన విధితమే. కాగా శుక్రవారం ఎమ్మెల్యే రెడ్యానాయక్ మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి, రూ.లక్ష ఆర్థిక సాయం అందజేశాడు.

బదిలీ జాబితానుంచి తొలగించాలి

డోర్నకల్: బయ్యారం బాలికల హైస్కూల్ ఉపాధ్యాయుడు ఎస్.మంగయ్య పేరును బదిలీ జాబితా నుంచి తొలగించాలని పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడు వెంపటి సీతారాములు డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. మ్యూచువల్ ట్రాన్స్‌ఫర్‌లో వచ్చిన ఉపాధ్యాయుడికి బదిలీ అర్హత లేదన్నారు.

మండల అధ్యక్షుడిగా తరుణ్‌నాయక్



కేసముద్రం: ఎన్ఎస్‌యూఐ మండల అధ్యక్షుడిగా బానోత్ తరుణ్‌నాయక్ నియామకమైనట్లు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

పోస్టర్ ఆవిష్కరణ

మరిపెడ: తెలంగాణ రాష్ట్ర ఫొటో, వీడియోగ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఫొటో ట్రేడ్ ఎక్స్‌పో పోస్టర్‌ను మరిపెడలో శుక్రవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి వీరభద్ర, కోశాధికారి పాల్గొన్నారు.

సంతులిత ఆహారం తీసుకోవాలి

మహబూబాబాద్: ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలని ప్రధానంగా గర్భిణులు, బాలింతలు సంతులిత ఆహారం తీసుకోవాలని మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి అన్నారు. స్థానిక మున్సిపాలిటీ కార్యాలయంలో శుక్రవారం పోషణ మాసోత్సవ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో కమిషనర్ ప్రసన్నరాణి, డీఈ సీహెచ్ ఉపేందర్, డీఎంసీ విజయ, శానిటరీ ఇన్‌స్పెక్టర్ శ్రీహరి పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

గార్ల: గార్ల పట్టణ గౌడ సంఘం అధ్యక్షుడిగా తోడేటి శ్రీనివాస్‌గౌడ్, మొత్కూరి సమ్మయ్య గౌడ్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తహసీల్దార్ కార్యాలయం తాడిచెట్ల గుంపునకు శ్రీనివాస్‌గౌడ్‌ను, మర్రిగూడెం రోడ్డులోని తాడిచెట్ల గుంపునకు సమ్మయ్యగౌడ్‌ను ఎన్నుకున్నారు.

పనుల పరిశీలన

మహబూబాబాద్: అభివృద్ధి పనులు వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి అన్నారు. మానుకోట మున్సిపల్ పరిధిలో మంత్రి హరీశ్‌రావు పర్యటన నేపథ్యంలో రామచంద్రాపురంలో ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణ చేసే స్థలాన్ని శుక్రవారం చైర్మన్, కమిషనర్ ప్రసన్నరాణి సందర్శించారు. కార్యక్రమంలో డీఈ సీహెచ్ ఉపేందర్, టీపీఓ నవీన్, కౌన్సిలర్లు వెంకన్న, రాజు పాల్గొన్నారు.

ఉద్యమకారుడుని ఆదరించండి

కురవి: డోర్నకల్ నియోజకవర్గ ప్రజలు ఉద్యమకారుడిని ఆదరించాలని బీజేపీ డోర్నకల్ నాయకుడు డాక్టర్ నెహ్రూనాయక్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో బీజేపీ కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ.. బీజేపీ టికెట్ కోసం దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు.

ప్రమాణస్వీకారం

గార్ల: మండలంలోని మర్రిగూడెం వేట వేంకటేశ్వరస్వామి దేవాలయం కమటీ సభ్యులతో ఎండోమెంట్ ఇన్‌స్పెక్టర్ నందనం కవిత శుక్రవారం దేవాలయంలో ప్రమాణస్వీకారం చేయించారు. చైర్మన్‌గా అమర్‌చంద్, వైస్ చైర్మన్‌గా బూడిద రాణి, ప్రధాన కార్యదర్శిగా మాలోత్ రమేష్, సభ్యులుగా నరేందర్, మేకల వెంకటేశ్వర్లు ప్రమాణస్వీకారం చేశారు.

ఐఐటీ విద్యార్థికి ఆర్థిక చేయూత

గార్ల: గార్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ చదువుకొని ముంబాయి ఐఐటీలో సీటు సాధించిన విద్యార్థి బానోత్ ఆకాష్‌కు కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు కలిసి రూ.22వేల ఆర్థిక సహాయం చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ గోవిందరావు, అధ్యాపకులు రఘుబాబు, జోగ్యా, రవీందర్, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం రావాలి

గంగారం: పేదలకు సంక్షేమ పథకాలు అందాలంటే కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ అధికారంలోకి రావాలని జెడ్పీటీసీ ఈసం రమ సురేష్ అన్నారు. గంగారం మండలంలోని చింతగూడెంలో గడపగడపకు కాంగ్రెస్ కార్యక్రమాన్ని జెడ్పీటీసీ ప్రారంభించారు.

సన్మానం

తొర్రూరు: ఇటీవల హెచ్‌ఎంలుగా పదోన్నతులు పొందిన విజయ్‌కుమార్, శ్రీనివాస్‌రెడ్డి, నర్సిరెడ్డిలను ఎంప్లాయిస్ వాలీబాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సత్కరించారు. కార్యక్రమమంలో అసోసియేషన్ అధ్యక్షుడు నగేష్, కోఆర్డినేటర్ రాయిపల్లి యాకయ్య, ప్రధాన కార్యదర్శి శంకర్, ప్రతినిధులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌లో చేరిక..

మరిపెడ రూరల్: మరిపెడ మండలం గిరిపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు షేక్ చిన్నపాషా బీఆర్‌ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు పట్ల మల్లయ్య ఆధ్వర్యంలో శుక్రవారం బీఆర్‌ఎస్‌లో చేరారు.

గ్యారంటీ పథకాలతోనే కాంగ్రెస్‌కు అధికారం

గూడూరు: సోనియాగాంధీ ప్రవేశపెట్టిన ఆరు సంక్షేమ పథకాలతోనే కాంగ్రెస్ పార్టీ అధికారం చేపడుతుందని జిల్లా ప్రధాన కార్యదర్శి చిట్టి వెంకన్న యాదవ్ అన్నారు. మండలంలోని బొల్లెపల్లికి చెందిన చిట్టి వెంకన్నయాదవ్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు అర్రెం వీరస్వామి, రాజిడి శ్రీనివాస్‌రెడ్డి, కిషన్ రెడ్డి, కర్నాకర్‌రెడ్డి, వాగ్యానాయక్ పాల్గొన్నారు.

ఆర్మీలో ఉద్యోగాలు సాధించిన విద్యార్థులు

మహబూబాబాద్ అర్బన్: ఖమ్మం ఆర్మీ రిక్రూట్‌మెంట్ కార్యాలయం సికింద్రాబాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆర్మీ ఉద్యోగ ఎంపికల్లో అనంతారం మోడల్ స్కూల్, కళాశాల చెందిన విద్యార్థులు దాసరి సాత్విక్, జె.అజయ్ ఉద్యోగాలు సాధించినట్లు ప్రిన్సిపాల్ అమరావతి శుక్రవారం తెలిపారు. విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయ బృందం సన్మానించారు.

బీజేపీతోనే తెలంగాణలో సుస్థిర పాలన



గూడూరు: బీజేపీతోనే తెలంగాణలో సుస్థిర పాలన సాధ్యమవుతుందని గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు జాటోతు హుస్సేన్‌నాయక్ అన్నారు. మండలంలోని జగన్నాయకులగూడెం, అప్పరాజ్‌పల్లి, గోవిందాపురం, జంగుతండా, దుబ్బగూడెం గ్రామాల్లో శుక్రవారం పల్లెపల్లెకు బీజేపీ-గడపగడపకు హుస్సేన్‌నాయక్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ఖజానా మొత్తం కుటుంబ సభ్యులకు కట్టబెట్టిన సీఎం కేసీఆర్ ప్రజా సంక్షేమాన్ని విస్మరించారని విమర్శించారు. బీఆర్ఎస్ తొమ్మిదేళ్ల పాలనలో ఇంత వరకు ఎక్కడా ఒక డబుల్ బెడ్రూం ఇంట్లో పేదవాడు కాపురం చేస్తున్న దాఖలాలు లేవన్నారు. బీజేపీని అధికారంలోకి తీసుకురావాలని ఆయన ప్రజలను కోరారు. కార్యక్రమంలో నాయకులు రాంబాబు, పడాల నాగరాజు, రాసమల్ల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

జిల్లాస్థాయి సైన్స్ డ్రామా పోటీలు

మహబూబాబాద్ అర్బన్: సదరన్ ఇండియా సైన్స్ డ్రామా ఫెస్టివల్ సందర్భంగా జిల్లాస్థాయి సైన్స్ డ్రామా పోటీలు జిల్లా కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో నిర్వహించారు. డీఈఓ రామారావు హాజరై మాట్లాడారు. విద్యార్థుల్లో శాస్త్ర సాంకేతిక రంగాల విజ్ఞానాన్ని నాటకాల ద్వారా ప్రదర్శించడం వల్ల విద్యార్థుల్లో సైన్స్‌పై ఆసక్తి, జిజ్ఞాస పెరుగుతుందన్నారు. పోటీల్లో పాల్గొనడమే ఒక గొప్ప అవకాశమని, జిల్లా నుంచి వివిధ యాజమాన్య పాఠశాలలు 13 నాటికలు ప్రదర్శించారని, మహాత్మా జ్యోతిబాపూలే, గూడూరు విద్యార్థినులు మూఢనమ్మకాలపై ప్రదర్శించిన నాటిక రాష్ట్రస్థాయికి ఎంపిక చేశారన్నారు. అనంతరం జిల్లా సైన్స్ అధికారి అప్పారావు మాట్లాడారు. ఈ పోటీలకు న్యాయ నిర్ణేతలుగా కుమారస్వామి, నాగరాజు, ప్రేమ్ కుమార్, దాసరి ప్రసాద్ వ్యవహరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు బిక్కీ నాగేశ్వరరావు, మాధవి, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.